జనాభా నియంత్రణ అందరి బాధ్యత

- నగర మేయర్ దండు నీతూ కిరణ్
- ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని నగరంలో ర్యాలీ


సదస్సులో మాట్లాడుతున్న నగర మేయర్ దండు నీతూ కిరణ్

నిజామాబాద్ సిటీ: సమాజంలో జనాభా నియంత్రణ అందరి బాధ్యతని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ, సదస్సు స్థానిక టీఎన్‌జీవోస్ భవనంలో జరిగింది. ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుదర్శనం జెండా ఊపి ప్రారంభించగా.. ర్యాలీ ఎన్టీఆర్ చౌరస్తా నుంచి రైల్వే స్టేషన్ మీదుగా టీఎన్జీవో భవన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ..కుటుంబ నియంత్రణను కులమతాలకు అతీతంగా పాటించాలని కోరారు. ప్రతి ఆశా కార్యకర్త, వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను చాటి చెప్పాలన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ మాట్లాడుతూ.. జీజీహెచ్‌లో మా వంతుగా త్వరలోనే కు.ని శస్త్ర చికిత్సల శిబిరాలను ఏర్పాటు చేసి జనాభా నియంత్రణ కోసం కృషి చేస్తామన్నారు. అనంతరం డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం సుదర్శనం మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ జలగం తిరుపతిరావు, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, పీవోడీటీ డాక్టర్ నాగరాజు, జిల్లా ఉప వైద్యాధికారులు విద్య, సరిత, జిల్లా ఆరోగ్యశాఖ ఏవో గంగాధర్, జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, డీపీవో విశాల, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ జేమ్స్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్ సిటీ: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక దుబ్బ హైస్కూల్‌లో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు భూలోకం విజయ్‌కాంత్ రావు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అరుణ మాట్లాడుతూ.. దేశంలో పెరిగిపోతున్న జనాభాతో ప్రయోజనాలు లేకున్నా సమస్యలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయని అన్నారు. జనాభాకు సరిపడా వనరులు లేకపోవటం, ఉన్న వనరులు తరిగిపోతుండటం, జనాభా నియంత్రణకు చర్యలు తీసుకోకపోవటం ఆందోళన కలిగిస్తుందన్నారు. స్కూల్ హెచ్‌ఎం గంగయ్య, క్లబ్ కార్యదర్శి వీరబ్రహ్మం, రంజిత్‌సింగ్, దేవిదాస్, సూర్యప్రకాష్, సృజన్‌రెడ్డి, ప్రాజెక్ట్ చైర్మన్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

పాఠశాలకు విరాళం



జక్రాన్‌పల్లి: మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు రూ.10 వేల విరాళాన్ని గ్రామానికి చెందిన చిక్కాల చిరంజీవి అందజేశారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గడ్డం రాజారెడ్డికి చెక్కును అందజేశారు. గ్రామ ఉపసర్పంచ్ జక్కం బాల్‌కిషన్, ఎంఈవో శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నట్ట బోజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం



ఇందల్వాయి: జిల్లా కేంద్రంలోని శీనునాయక్ డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో అన్సాన్‌పల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా 53 మంది విద్యార్థులకు దంత పరీక్షలు చేసి అవసరమైన మందులు, టూత్‌పేస్ట్‌లు అందించారు. దంతాలు పాడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

పడకల్‌వాసికి దళిత రత్న అవార్డు

జక్రాన్‌పల్లి: పడకల్ గ్రామానికి చెందిన పిల్లి విజయ్, దళిత రత్న అవార్డును అందుకున్నారు. మంగళవారం నిజామాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. దళితుల హక్కుల సాధనకు అహర్నిశలు కృషి చేస్తున్నందుకు విజయ్‌కు దళిత రత్న అవార్డుతో మంత్రి శాలువా కప్పి మెమెంటోతో సత్కరించారు.

బ్యాగుల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: శ్రీరామ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మల్లారం, ధర్మారం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం స్కూల్ బ్యాగులు, బిస్కెట్‌ప్యాకెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డి.శ్రీనివాస్, కోశాధికారి రాంమోహన్, వైస్ ప్రసిడెంట్ టి.శ్రీనివాస్, వేణు, దయాకర్, శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలి



నిజామాబాద్‌అర్బన్: కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని నియంత్రించాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు మంగళవారం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించాయి. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్‌లు మాట్లాడుతూ..

విద్యాసంస్థల్లో తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్, మెస్, కాస్మోటిక్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు అనిల్, విఘ్నే, అంజలి, రఘురాం, కిరణ్, జ్వాల, మహేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

జక్రాన్‌పల్లి: కొలిప్యాక్‌లో గల ఆనందగిరి లక్ష్మీ నర్సింహా స్వామి ఆలయంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దండాల మోహన శర్మ ఆధ్వర్యంలో అర్చన, కుంకుమార్చన, యజ్ఞం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడారు. రఘునందన్‌రావు నిర్మల్ జిల్లాలోని బొప్పారం గ్రామానికి బంధువులతో కలిసి వెళ్తూ వారితో ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

'వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు'


కేటీఆర్‌తో బాజిరెడ్డి, ఎన్‌సీఎస్‌ఎఫ్ ఉద్యోగులు

నిజామాబాద్ సిటీ: సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీ (ఎన్‌సీఎస్‌ఎఫ్) ఉద్యోగులకు రావాల్సిన వేతనాలు రెండు రోజుల్లో చెల్లిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చినట్లు ఎన్‌సీఎస్‌ఎఫ్ ఎంప్లాయీస్ జేఏసీ కన్వీనర్లు శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్ గౌడ్‌లు తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారం రోజుల క్రితం హైదరాబాద్‌లో ఉద్యోగులు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిశారు. సమస్యలను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని బాజిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి ఉద్యోగులను తీసుకుని ప్రగతిభవన్‌కు వెళ్లి మంత్రి కేటీఆర్‌ను కలిశారు. జీతాలు 2 రోజులలో క్లియర్ చేయిస్తానని హామీనిచ్చారు. ఎన్‌సీఎస్‌ఎఫ్ ఫ్యాక్టరీని తెరిపించే విషయంలో త్వరలో నిర్ణయం తీసుకుంటామని కూడా హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ధర్నా విజయవంతం చేయండి



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో బుధవారం ఇందిరాపార్క్ వద్ద పెన్షనర్ల మహాధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం నగరంలో ఆయన మాట్లాడారు. మధ్యంతర భృతితో పాటు పీఆర్సీ కమిటీని ఏర్పాటు, పెండింగ్ డీఏల విడుదల చేయాలన్నారు. నగదు రహిత వైద్యాన్ని అమలు చేయాలన్నారు. సమావేశంలో జేఏసీ నాయకులు శ్రీధర్, మదన్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీత్లా పండుగ


గుడి తండాలో..


బుట్టలతో చిన్నారులు

సాక్షి నెట్‌వర్క్:అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలో పలు తండాల్లో గిరిజనులు మంగళవారం సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని అడవిలో వనదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. యువతులు గోధుమ, శనగల బుట్టలతో ఊరేగింపు నిర్వహించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జక్రాన్‌పల్లి: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎంపీపీ దీకొండ హరిత వ్యాఖ్యానించారు. మంగళవారం కొలిప్యాక్‌లో 10వ వార్షిక సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు మహిళా సమాఖ్య ద్వారా రుణాలు పొంది ఏదేని వ్యాపారం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలన్నారు. సీసీ బాబు, వీవోఏలు లత, అర్పిత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే గణేశ్ గుప్తా

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు డివిజన్లల్లో అభివృద్ధి పనులకు మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా భూమి పూజ చేశారు. 14వ డివిజన్‌లో రూ.2.50 కోట్లతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అలాగే 32వ డివిజన్‌లో రూ.కోటీ 20లక్షలతో ఐడియల్ స్కేల్‌వద్ద సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. నగర మేయర్ దండు నీతూకిరణ్, డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండగ

నిజామాబాద్ సిటీ: నగర ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో కసాబ్‌గల్లీలో మంగళవారం నిర్వహించిన బోనాల పండుగలో అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ బిగాల, నగర మేయర్ దండు నీతూ కిరణ్‌లు పాల్గొన్నారు. బోనాల పండుగను పురస్కరించుకుని ఎమ్మెల్యే, మేయర్‌లు అమ్మవారిని దర్శించుకొని బోనమెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఆరెకటిక సోదర సోదరీమణులు బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు అంకార్ మహేష్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, సయ్యాజీ లాల్, తదితరులు పాల్గొన్నారు.

హ్యుందాయ్ కారు ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ: హ్యుందాయ్ సరికొత్త మైక్రో ఎస్‌యూవీ ఎక్స్‌టర్ కారును మంగళవారం ప్రకాష్ హ్యుందాయ్ షోరూంలో నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షోరూం ఎండీ నల్ల దినేష్‌రెడ్డి మాట్లాడుతూ.. హ్యుందాయ్ మోటార్ ఇండియా మొదటిసారిగా ఎస్‌యూవీ విభాగంలోకి అడుగుపెట్టిందన్నారు. ఈ వాహనం ప్రారంభ ధర రూ. 5.99 లక్షల నుంచి రూ. 9.31 లక్షలుగా ఉంటుందని తెలిపారు. ఎస్‌యూవీలో 6 ఎయిర్‌బ్యాగ్స్, ముందు వెనక కెమెరాలతో పాటు పలు ఆధునిక ఫీచర్లు ఉన్నాయన్నారు. దీని పెట్రోల్ వెర్షన్ మైలేజ్ 19.4 కిలోమీటర్లు.. సీఎన్‌జీ 27.1 కి.మీల మైలేజ్ ఇస్తుందన్నారు. షోరూం మేనేజర్ వినోద్, నితిన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు రూ.26 వేల వేతనం ఇవ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్

ఖలీల్‌వాడి: మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని బీఎల్‌టీయూ నేత దండి వెంకట్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ సెక్షన్‌లో పని చేసే వాటర్ సప్లయ్ గార్డెన్ స్ట్రీట్ లైట్స్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి వెంకట్ తీసుకొచ్చారు. డిప్యూటీ కమిషనర్ అలీమ్, మున్సిపల్ ఇంజనీర్‌లు వంశీ కృష్ణ, సాగర్, డీఈ సుదర్శన్ రెడ్డి, ఏఈలు ఇనాయత్ కరీం, శంకర్, బీఎల్‌టీయూ జిల్లా అధ్యక్షులు కె.మధు, తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

డిచ్‌పల్లి: కొత్త డిజిటల్ పట్టా పాసుపుస్తకం పొందిన రైతులు ఇప్పటి వరకు రైతుబీమా చేయించుకోని వారు వెంటనే రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని డిచ్‌పల్లి మండల వ్యవసాయాధికారి రాంబాబు మంగళవారం తెలిపారు. 18 నుంచి 59 ఏళ్ల లోపు వారు రైతు బీమాకు అర్హులని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డుల జిరాక్సు కాపీలను దరఖాస్తు ఫారంతో కలిపి సంబంధిత క్లస్టర్ ఏఈవోలకు అందించాలని ఆయన సూచించారు.

ఉపా కేసులు ఉపసంహరించుకోవాలి


ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న పీవైఎల్ నేతలు

సుభాష్‌నగర్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామిక వాదులపై నమోదు చేసిన ఉపా చట్టం కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు వనమాల సత్యం డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు నమోదైన అన్ని కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. ఉపా చట్టాన్ని రద్దు చేయాలని, జైళ్లల్లో తీవ్ర ఇబ్బంది పడుతున్న మేధావులను విడుదల చేయాలన్నారు. నర్సయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె


డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా


సిరికొండలో ..

సిరికొండ/జక్రాన్‌పల్లి/డిచ్‌పల్లి/ధర్పల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె రూరల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కొనసాగుతుంది. సమ్మెకు పలు పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. కార్మికులు మాట్లాడుతూ.. జీవో–60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పలు చోట్ల వంటావార్పు, ధర్నాలు, ఆందోళనలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్, ఐఎఫ్‌టీయూతో పాటు పలు పార్టీల నేతలు మాట్లాడారు.

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సొప్పరి వినోద్



జక్రాన్‌పల్లి: మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సొప్పరి వినోద్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విక్కీ యాదవ్ చేతుల మీదుగా వినోద్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన పార్టీ రూరల్ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపన్నకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ధర్పల్లి వీడీసీ ఎన్నిక

ధర్పల్లి: ధర్పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా అర్గుల రాజేశ్వర్, వైస్ చైర్మన్‌గా అబ్దుల్ హామీద్, ప్రధాన కార్యదర్శిగా కుప్ప గంగాధర్, కోశాధికారిగా రాము సభ్యులుగా దాసు, గంగారం నారాయణ తదితరులు ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధి కమిటీకి తమ వంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నుకున్న వీడీసీ సభ్యులు తెలిపారు.

అర్బన్ ఎమ్మెల్యే మాటలకే పరిమితం

– బీజేపీ నేత ధన్‌పాల్ సూర్యనారాయణ


పథకాల గురించి వివరిస్తున్న ధన్‌పాల్, నేతలు

సుభాష్‌నగర్: నిజామాబాద్ నగర సుందరీకరణ పేరుతో రూ.వందల కోట్లు దుర్వినియోగం చేశారని, అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ గుప్తా కేవలం మాటలకే పరిమితమయ్యారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ విమర్శించారు. మంగళవారం నగరంలోని 37వ డివిజన్ సంజీవయ్య కాలనీలో నాయకులు గుండాజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడపకూ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. ప్రతిరోజు డివిజన్లలో పర్యటిస్తానని చెప్పిన అర్బన్ ఎమ్మెల్యే కేవలం ఒక డివిజన్‌లో మాత్రమే పర్యటించి మమ అనిపించారని ఎద్దేవా చేశారు. డివిజన్‌కు రూ.కోటీ నిధుల హామీ ఏమైందని, ఇప్పటివరకు ఎన్ని డివిజన్లకు కేటాయించారని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి, కేంద్రంలోని నరేంద్ర మోదీ పథకాలను వివరించడానికే గడపగడపకూ బీజేపీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ప్రపంచం మొత్తం ప్రధాని మోదీని అభినందిస్తుంటే.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ వంటి వారు అవహేళన చేస్తూ మాట్లాడుతున్నారని, వారికి సరైన బుద్ధిచెప్తామన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ గల్లీల్లో.. ఢిల్లీలో ఎక్కడా లేదన్నారు. దాచుకోవడం.. దోచుకోవడమే బీఆర్ఎస్, కాంగ్రెస్ సిద్ధాంతమని, బీజేపీని ఎదుర్కొనే దమ్ము లేక సీఎం కేసీఆర్ కాంగ్రెస్‌ను పెంచి పోషిస్తున్నాడని విమర్శించారు. నాయకులు, కార్పొరేటర్లు జ్యోతి, మురళి, రాకేష్, సంజయ్ పురోహిత్, నాగోల్ల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

యువ పోరాట యాత్రను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత రామర్తి గోపి

ఖలీల్‌వాడి: నగరంలో ఈ నెల 14న జరిగే యువ పోరాట యాత్రను విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామర్తి గోపి కోరారు. మంగళవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువకులను ఉద్యోగాల పేరుతో నిండా ముంచుతున్నాయన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ కుటుంబ సభ్యులకు తప్ప ఎవరికి ఉద్యోగాలు రాలేదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు బాసటగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి యువ పోరాట యాత్రను 5న గద్వాల్ నియోజకవర్గంలో ప్రారంభించారని, యాత్ర 14న నిజామాబాద్ జిల్లా అర్బన్ నియోజకవర్గానికి చేరుకుంటుందని సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు ఆర్ ఆర్ చౌరస్తా వద్ద కొనసాగుతుందన్నారు. నాయకులు ప్రీతం, నిహార్, శృజన్ పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయ అద్దె చెల్లింపు



సాక్షి ఎఫెక్ట్..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ఏడేళ్లయినా అద్దె కార్యాలయాల్లోనే.. పేరుకుపోయిన అద్దె బకాయిలపై 'సాక్షి'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. మండల పరిషత్ కార్యాలయం అద్దె రూ.2.04 లక్షల చెక్కును ఇంటి యజమాని పేరుతో ఆమె మనవడికి ఎంపీడీవో లింగం నాయక్ మంగళవారం అందజేశారు. కాగా అద్దె చెల్లించడంపై ఇంటి యజమాని 'సాక్షి'కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

స్పోర్ట్స్ సమస్యలు పరిష్కరించాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సమావేశం నిర్వహించి స్పోర్ట్స్ సమస్యలు పరిష్కరించాలని వర్సిటీ పీడీఎస్‌యూ అధ్యక్షుడు సంతోష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తెయూ స్పోర్ట్స్ ఇన్‌చార్జి డైరెక్టర్ బీఆర్ నేతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. క్రీడలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా మైదానం తీర్చిదిద్దాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నేతలు ఆకాష్, అక్షయ్ పాల్గొన్నారు.

బోర్గాం(పి) హైస్కూల్‌లో మధ్యాహ్నం 'తిప్పలు'



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బకాయి బిల్లులు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్నభోజన ఏజెన్సీ నిర్వాహకులు భోజనాన్ని నిలిపేసిన విషయం తెలిసిందే. దీంతో విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తెచ్చుకుంటున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,650	వెండి (కిలో)	74,800
22 క్యారెట్స్	55,916		– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	240
		లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	120	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	80	100
జీరకాయ	50	70	దోసకాయ	15	30
దొండకాయ	30	60	ఆలుగడ్డ	17	30
జీర్నికాయ	100	120	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	60	80
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	70	100	చామగడ్డ	50	60
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	70	90
క్యాప్సికం	40	60			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-10.30; సామజవరగమన(తెలుగు)-1.40, 4.30,7.30,10.30
- స్క్రీన్-2: సామజవరగమన(తెలుగు)-10.45; రంగబలి(తెలుగు)-1.30,7.15; స్పై(తెలుగు)-4.15
- స్క్రీన్-3: భాగ్‌సాలే (తెలుగు)-10.30; మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-1.10; 4.20 7.30 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: ఆదిపురుష్(తెలుగు)3డీ- 2.15; మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-9.30
- స్క్రీన్-2: మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-12.00; 3.30,7.00,10.30
- స్క్రీన్-3: ఇన్సిడియోస్(తెలుగు)-11.05, 4.45,10.10; సత్యప్రేమ్‌కథ(హిందీ)-1.35; స్పై(తెలుగు)-7.15
- స్క్రీన్-4: మన(తెలుగు)-12.35 6.30; రంగబలి(తెలుగు)-3.35 9.30

- దేవి: స్పై(తెలుగు)-11.15 2.15; రుద్రంగి-6.15 9.15
- నటరాజ్: మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)
- లలితామహల్: రంగబలి
- విజయ్: ఆది పురుష్ (తెలుగు)